

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

08 జులై 2025 పేజీలు : 08

మంగళవారం




## జీవితంలో సవాళ్లను స్వీకరించినప్పుడే.. లక్ష్యానికి చేరుతాం

జీవితంలో సవాళ్లను స్వీకరించినప్పుడే లక్ష్యానికి చేరువవుతామని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. నెల్లూరు నగరంలో ఆధునికరించిన వీఆర్‌సీ పాఠశాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంట రాగా పాఠశాల మొత్తం కలియతిరిగారు. డిజిటల్ తరగతి గదులను, రోబోటిక్ ల్యాబ్, హైడ్రోఫోలిక్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, వివిధ రకాల ఆట వస్తువులతో కూడిన ఆట స్థలాన్ని మంత్రి సందర్శించారు. ఉపాధ్యాయులను, ఆయాలను సైతం ఆత్మీయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు. విద్యార్థులతో కలిసి సరదాగా క్రికెట్, వాలీబాల్ ఆట లాడారు.

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

అనంతరం వీఆర్సీలో నూతనంగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. 150 ఏళ్ల వీఆర్సీ పాఠశాల గత ప్రభుత్వ నిర్లక్ష్యా నికి ఆనవాళ్లుగా మిగిలితే, పట్టుదల, క్రమశిక్షణకు మారుపేరైన మంత్రి నారాయణ అద్భుతంగా తీర్చి దిద్దారని కొనియాడారు. ఇతరులు అసూయపడే రీతిలో అధునాతన వసతులతో తీర్చిదిద్దిన ఎన్‌సిసి గ్రూపును, మంత్రి నారాయణ కుమార్తె షరణిని అభినందించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల ముందు అడ్మిషన్లు ముగిశాయి, సీట్లు లేవనే బోర్డు చూస్తేనే విద్యామంత్రిగా తనకు సంతృప్తి కలుగుతుంద న్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ఒక తరగతికి ఒక టీచరు ఉండే విధంగా రాష్ట్రంలో 9600 పాఠశాలను ఏర్పాటు చేశామ న్నారు. విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో భాగంగా చాగంటి వారి రచనలను పుస్తకాలలో పొందుపరిచా మన్నారు. ఉప ముఖ్యమంత్రి తరచుగా చెప్పే చెట్లను నాటాలి, వాటిని కాపాడాలనే ఉద్దేశంతో పిల్లలకు చెట్ల విలువను తెలి యజేస్తూ వారికి గ్రీన్ పాస్‌పోర్ట్ అందజేస్తామన్నారు. జీవితంలో సవాళ్లను స్వీకరించినప్పుడే లక్ష్యానికి చేరువవుతామని, అందు కు ఉదాహరణగా తాను ఎంచుకున్న మంగళగిరి నియోజకవర్గం, అలాగే విద్యాశాఖ బాధ్యతలను స్వీకరించటం వంటి వాటిని గుర్తు చేశారు. విద్యా శాఖను బలోపేతం చేసి పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దాలనే తపనతోనే పవిత్రమైన బాధ్యతలు స్వీకరించానన్నారు.

### సంవత్సరానికి రెండుసార్లు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ తప్పనిసరి

విద్యార్థినీ విద్యార్థులు చదువులో ఏ స్థాయిలో ఉంటున్నారో, అలాగే ఇంటా బయట వారి ప్రవర్తన, ఆటపాటలు, తదితర విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించేందుకు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ ఉపయోగపడతాయన్నారు. ఏడాదికి 2సార్లు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.

### చిన్నారి యాచకులను దత్తత తీసుకుని చదివిస్తా

వీఆర్సీ పాఠశాలలో తమకు చదువు చెప్పించాలని గత శనివారం

>> 2లో..




- మంత్రి నారా లోకేష్ వెల్లడి
- అట్టహాసంగా వీఆర్సీ పాఠశాలను ప్రారంభించిన మంత్రి లోకేష్
- పట్టుదల, క్రమశిక్షణకు మారుపేరు మంత్రి నారాయణ అంటూ కితాబు
- స్కూల్ ఫైల్ కోసం నారాయణ సర్.. నన్ను వెంటాడారు, చివరికి సాధించారు
- పాఠశాలలో అడ్మిషన్లు ముగిశాయి బోర్డు పెట్టడం సంతోషంగా ఉంది
- పాఠశాల విద్యార్థులతో ఆటలాడిన మంత్రి లోకేష్
- వీఆర్‌సీ పాఠశాల ఇద్దరు చిన్నారి యాచకులను దత్తత తీసుకొని చదివిస్తానంటూ మంత్రి లోకేష్ వెల్లడి
- ప్రజలకు ఇచ్చిన హామీ మేరకే వి ఆర్ హైస్కూల్ ని ఆధునికరించాం మంత్రి నారాయణ
- పీ4 కార్యక్రమంలో భాగంగానే పాఠశాలలకు గుర్తింపు తెచ్చాం

## రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10కోట్లు ఖర్చుపెట్టింది



- తెలుగువారు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలి
- నెల్లూరులో బారా షహీద్ దర్గా రొట్టెల పండుగలో పాల్గొన్న మంత్రి లోకేష్
- ఆరోగ్యం రొట్టెను స్వీకరించిన మంత్రి

02 పేజీలో

## 10న జిల్లా వ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0

- తల్లిదండ్రులు తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలి
- మెగా టీచర్స్ పేరెంట్ సమావేశంలో స్కూలు అభివృద్ధి కమిటీ మెంబర్లు విధిగా పాల్గొనాలి
- జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపు



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

జిల్లా వ్యాప్తంగా ఈనెల 10న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సార్ శంకరన్న వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను పెద్దఎత్తున

>> 2లో..

## ఆర్ఎస్ఆర్ పాఠశాలను అభివృద్ధి చేసి చూపిస్తా




- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి
- మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా ఆర్ఎస్ఆర్ పాఠశాల అభివృద్ధికి శంకుస్థాపన
- వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి
- పాఠశాలను దత్తత తీసుకున్న ఎంపీని సత్కరించిన నారా లోకేష్

2లో

# రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చుపెట్టింది



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రొట్టెల పండుగ కోసం కూటమి ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చుపెట్టిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మతసామరస్యానికి ప్రతీకైన నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా రొట్టెల పండుగలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా దర్గా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు కూటమి ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం బారా షహీద్ దర్గాను సందర్శించారు. ముస్లిం మత పెద్దలు నారా లోకేష్‌కు గలఫ్‌ను అలంకరించారు. దర్గాలో ఉన్న మహ్మద్ ప్రవక్త అనుచరులు 12 మంది అమరవీరుల చిహ్నాలపై చాదర్‌లను కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్వర్ణాల చెరువులో ఆరోగ్యం రొట్టెను స్వీకరించి మంత్రి పి.నారాయణ, మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులమతాలకు అతీతంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని చక్కటి పాలన అందిస్తున్నాం. 2014 తర్వాత రొట్టెల పండుగ అద్భుతంగా జరిగేది. ఆనాడు నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు నిధులు కేటాయించారు. అనేక పనులు చేపట్టారు. ఈసారి కూడా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. రూ.10 కోట్లు ఈ కార్యక్రమం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చుపెట్టడం జరిగింది. టీడీపీ, కూటమి ప్రభుత్వం ఆలోచన ఒక్కటే.. తెలుగువారు ఎక్కడున్నా సంతోషంగా ఉండాలని, దేవుడు ఆరోగ్యంగా చూసుకోవాలనే లక్ష్యంతో మేమంతా ప్రార్థిస్తూ ఉంటామన్నారు. ఈ రోజు రొట్టెల పండుగలో ఏ రొట్టె తీసు కోవాలనేది బాగా చర్చించాం.. నేను బలంగా నమ్మేది బాబు ఆరోగ్యంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుం దని, అందుకే ఆరోగ్యం రొట్టెను తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ కూటమి ప్రభుత్వానికి ఉండాలని, ఏ బాధ్యతతో అయితే ప్రజలు గెలిపించారో దానిని నెరవేరుస్తామన్నారు. అహర్నిశలు ప్రజల కోసం పనిచేస్తామని, ఎక్కువ మంది మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. మంత్రివర్గం లో 17 మంది కొత్తవారు ఉన్నారని, కసితో పని చేయాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. సుపరిపాల నలో తొలి అడుగు వేశామని, నాలుగేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు.

# జీవితంలో సవాళ్లను స్వీకరించినప్పుడే లక్ష్యానికి చేరుతాం



(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్‌ను అభ్యర్థించిన చిన్నారులు పెంచలయ్య, వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా వేదికపైకి పిలిపించి వారికి అడ్మిషన్ కల్పించడమే కాకుండా వారిని వ్యక్తిగతంగా దత్తత తీసుకొని చదివిస్తానన్నారు.

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించిందని, అందుకు నిదర్శనమే వీఆర్ హైస్కూల్ అన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం మూసేసిన వీఆర్ హైస్కూల్‌ను ఆధునీకరించి మళ్లీ తమ ప్రభుత్వ హయాంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పి4 కార్యక్రమంలో భాగంగా ఎన్‌సిసి అధినేత రాజు, తన కుమార్తె షరణి ముందుకొచ్చి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఎన్నికల ముందు నెల్లూరు సిటీలో 94 వేల ఇళ్లు ఉంటే.. 84 వేల ఇళ్లను డోర్ టు డోర్ తిరిగానని, మురికివాడల్లో నిరుపేదల కష్టాలు స్వయంగా చూసి, వారి కోసం ఏదైనా చేయాలనే సంకల్పంతోనే వీఆర్ హైస్కూల్‌ను తిరిగి ప్రారంభించి ఆ నిరుపేద బిడ్డలకు అడ్మిషన్స్ కల్పించినట్లు చెప్పారు. తాను ఇదే హైస్కూల్‌లో 6 నుంచి డిగ్రీ వరకు చదివానని, ఇక్కడే అధ్యాపకునిగా పనిచేశానని, అప్పట్లో 6800 మంది విద్యార్థులు చదువుకునేవారని ఆనాటి జ్ఞాపకాలను మంత్రి నారాయణ గుర్తుచేశారు. ఈ స్కూల్ పున: ప్రారంభానికి సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే అనుమతులు మంజూరు చేసి గొప్ప స్కూల్‌గా మార్చేందుకు సహకరించారని, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరులో పుట్టి బాగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ కూడా పి4 కార్యక్రమంలో భాగస్వామ్యులై పాఠశాలల అభివృద్ధికి, పేదల అభ్యున్నతికి ముందుకు రావాలని ఈ సందర్భంగా మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.

రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నస్యం మహ్మద్ ఫరూక్ మాట్లాడుతూ.. తనకు జన్మనిచ్చిన మాతృభూమికి సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో మంత్రి నారాయణ పేద విద్యార్థుల కోసం ఉన్నతంగా వీఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారని కొనియాడారు. వీఆర్ హైస్కూల్ అభివృద్ధికి సహకరించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించి 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి లోకేష్‌బాబు చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజలకి



చ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. కష్టజీవులు, పేదల కోసం నిర్మించిన ఈ పాఠశాలలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని, అందులో భాగమే ఈ వీఆర్ హైస్కూల్ అని మంత్రి ఆనం అన్నారు. సుదీర్ఘ చరిత్ర గల వీఆర్ హైస్కూల్‌కు సుమారు 45 సంవత్సరాలుగా తమ కుటుంబం మేనేజ్‌మెంట్ బోర్డులో పనిచేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసిందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వీఆర్ హైస్కూల్‌కు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేశారన్నారు.

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యావ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకు వచ్చి మంత్రి నారా లోకేష్ విశేష కృషిచేస్తున్నారని తెలిపారు. లోకేష్‌బాబు ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రంలో లీప్ (లెర్న్ ఎక్సలెన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా విద్యకు సంబంధించి ప్రతి విషయంపై లోకేష్‌బాబు ప్రత్యేకదృష్టి పెట్టారన్నారు. పేద విద్యార్థులు కూడా నాణ్యమైన విద్యా ప్రమాణాలతో గొప్పగా ఎదగాలని, మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలనే గొప్ప సంకల్పంతోనే మంత్రి నారాయణవీఆర్ హైస్కూల్‌ను తీర్చిదిద్దారని చెప్పారు. తల్లిదండ్రులు కూడా ఇటువంటి అవకాశాన్ని వినియోగించుకొని, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధపెట్టి చదివించాలని, వారు మంచి పౌరులుగా ఎదిగేందుకు తమవంతు కృషి చేయాలని ఎంపీ వేమిరెడ్డి పిలుపునిచ్చారు.

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. వీఆర్ హైస్కూల్ ప్రారంభంతో నెల్లూరు నగరంలో ఒక అద్భుతం సాక్షాత్కారమైందన్నారు. తాను విద్యాభ్యాసం చేసిన విఆర్ హైస్కూల్‌ను ఆధునీకరించి ప్రారంభించడం తనకు మరపురాని, మధురమైన జ్ఞాపకంగా మిగిలిందన్నారు. పేదలకు ఈ పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇదే విధంగా వీఆర్ కళాశాలను తీర్చిదిద్దాలని మంత్రులు నారా లోకేష్, నారాయణకు శ్రీధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ ఆనంద్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేతారెడ్డి.. తదితరులు పాల్గొన్నారు.

## 10న జిల్లా వ్యాప్తంగా మెగా పేరెంట్
# టీచర్ మీటింగ్ 2.0



(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఒకసారి ఈ మీటింగ్‌ను నిర్వహించామని, రెండోసారి ఈనెల 10న జిల్లావ్యాప్తంగా 3600 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు 143 కళాశాలలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మీటింగ్ రోజున విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, విద్యార్థుల బోధన సామర్థ్యాలను వారికి ఉపాధ్యాయులు తెలియజేస్తారన్నారు. విద్యార్థుల ప్రతిభను తెలిపే ప్రోగ్రెస్ కార్డులను కూడా అందిస్తారని చెప్పారు. తమ పిల్లలు ఎలా చదువుతున్నారు, పాఠశాలలో క్రమశిక్షణతో ఉంటున్నారా, ఏయే సబ్జెక్టుల్లో వెనకబడి ఉన్నారు మొదలైన అంశాలను తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులు, విద్యార్థులతో మొక్కలు నాటించే కార్యక్రమాన్ని సోషల్ ఫారెస్ట్ ద్వారా నిర్వహిస్తామన్నారు. స్కూల్ ప్రాంగణంలో గానీ లేదా అణువైన ప్రాంతాల్లో చెట్లు నటించి రెండు సంవత్సరాలు పాటు వాటిపై శ్రద్ధ వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సుమారు మూడున్నర లక్షల మంది విద్యార్థులు మన విద్యా వ్యవస్థలో విద్యను అభ్యసిస్తున్నారని, వారి ప్రతిభ పాటవాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పకుండా ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్ పాఠశాలను అభివృద్ధి చేసి చూపిస్తా :
## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పి4లో భాగంగా నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ పాఠశాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేపడతామని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా విఆర్ పాఠశాల ప్రాంగణంలో శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాలను దత్తత తీసుకున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నారా లోకేష్ ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 విధానంలో స్టోన్‌హౌస్‌పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ పాఠశాలను దత్తత తీసుకున్నానని, వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తప్పకుండా అభివృద్ధి చేసి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తామన్నారు. మెరుగైన వసతులు కల్పిస్తామని ఎంపీ ప్రకటించారు. విఆర్ పాఠశాల 2019-24 మధ్య పాఠశాలను నాశనం చేశారన్నారు. మంత్రి నారాయణ చొరవతో పాఠశాల అద్భుతంగా తయారైందన్నారు. 1050 మందికి విఆర్ పాఠశాలలో ఉచిత లభిస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ పాఠశాల విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. తీర్చిదిద్దుతున్నారన్నారు. లెర్నింగ్ ఎక్సెలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) కింద రాష్ట్రంలో వినూత్న, డిజిటల్ విద్యను తీసుకువస్తున్నారన్నారు. పాఠశాలలో నాణ్యమైన మధ్యా హ్న భోజనం అందిస్తున్నారన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు అందిస్తున్నారన్ని వివరించారు. పిల్లలు ఉన్నతస్థాయికి ఎదిగి.. మన జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పిల్లల చదువుతలపై వారి తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన సూచించారు.

# తాటికొండ నవీన్‌కి ఉత్తమ రక్తదాత అవార్డు

**కొండాపురం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ రక్తదాతల దినోత్సవ వేడుకలలో భాగంగా కావలి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారు అధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలకి రక్తదాతలు ప్రేరేపకులుకి అవార్డు ప్రధానం చేశారు. లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు కొండాపురం మండలం రెడ్‌క్రాస్ కన్వీనర్ తాటికొండ నవీన్ 53సార్లు రక్తదానం చేసారు. గ్రామీణ ప్రాంతాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారికి రక్తదాతలను ఏర్పాటు చేస్తున్నందుకు గాను ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణ రెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి కావలి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు వంశీకృష్ణ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ బ్రాంచ్ ట్రెజరర్ రామచంద్రరాజు నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ విజయ్ కుమార్ రెడ్డి తాటికొండ నవీన్‌ని దుశ్శాలువతో సత్కరించి అవార్డు ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి నవీన్‌ని అభినందించారు. కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ మాట్లాడుతు నవీన్ లైఫ్‌లైన్ ఫౌండేషన్ అనే సంస్థను ప్రారంభించి గత పది



సంవత్సరాలుగా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. దక్షిణ భారతదేశంలో రక్త అవసరాలను గుర్తించి రక్తం అందజేస్తున్నారని కొనియాదారు. నవీన్ ఇప్పటి వరకు 53 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. కార్యక్రమలలో రెడ్‌క్రాస్ సిబ్బంధి, వాలంటీర్లు, రక్తదాతలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సమాజసేవకులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలను కాపాడుతున్న రక్తదాతలు ధన్యులు



**కావలి, మేజర్‌న్యూస్ :** నిస్వార్ధంగా సేవలు అందించేవారు ప్రజల హృదయాలలో నిలిచిపోతారని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాలు-2025 ముగింపు కార్యక్రమం శ్రీనివాసం కల్యాణ వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం రక్తదాన శిబిరాలు నిర్వహించిన సంస్థలు, రక్తదాన ప్రేరేపకులకు పురస్కారాలు, సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నిబద్ధత, నిజాయితీ, నిస్వార్ధతలతో పనిచేసేవారు ప్రజల హృదయాలలో నిలిచిపోతారని, కావలి పట్టణంలో రెడ్‌క్రాస్, ఐయంఏ, రోటరీ క్లబ్, టీం సేవియర్స్, సంయుక్త, అభయం, జన విజ్ఞాన వేదిక సంస్థలు తాము ప్రభుత్వపరంగా చేసే సంక్షేమ కార్యక్రమాలకు సమాంతరంగా సేవలు అందిస్తున్నాయని అభినందించారు. కావలి లాంటి చిన్న పట్టణంలో వేలాదిమంది రక్తదాతలు ఉండడంలో రెడ్‌క్రాస్ పాత్ర ప్రముఖమైనదని అని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతీ సంవత్సరం రక్తదాతల సమీకరణలో ప్రధమ స్థానంలో నిలవడం తనకు కూడా గర్వకారణం అని ఆయన వివరించారు. కావలి రెడ్‌క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ యం వంశీకృష్ణ మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రెడ్‌క్రాస్ రాష్ట్ర కోశాధికారి పి.రామచంద్రరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జిల్లా శాఖలతో పోటీ పడుతూ, కావలి సబ్ బ్రాంచ్ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పేదరిక నిర్మూలనలో భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం అత్యధికంగా రక్తసేకరణ శిబిరాలు నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), అభయం, టీం సేవియర్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండోసోల్ సోలార్, వంటేరు వరదారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తదితరుల సంస్థల ప్రతినిధులు, ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన గుత్తికొండ కిషోర్ బాబు, ఆవుల రామకృష్ణ, ఎంవి సిద్దు, ఆలా శ్రీనాథ్ తదితర 60 మంది రక్తదాన ప్రేరేపకులకు, వ్యక్తిగతంగా అధికసార్లు రక్తదానం చేసిన కండ్లగుంట మధుబాబు నాయుడు, ఆర్టీసీ రవికుమార్ తదితరులను జ్ఞాపిక, శాలువాతో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి, రోటరీ ఇంటర్నేషనల్ 3160 జిల్లా కార్యదర్శి డాక్టర్ కె.మాధవరెడ్డి, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ వి.గోపి, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు మద్దుల నరసింహారావు, గొట్టిపాటి మనోరమ, ఇలింద్ర శ్రీవాణి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎన్.ప్రణీత్, డాక్టర్ పి.శ్రీధర్, బెజవాడ ప్రసన్నకుమార్, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, జి.మురళీకృష్ణ గాయకులు ఎస్.రామచంద్రరావు, ఎస్.రమణయ్య, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డెర వృత్తి దారుల రాష్ట్ర ప్రధమ. మహాసభలను జయప్రదం చేయండి

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఈనెల 27, 28 తేదీల్లో నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన ఉన్న ఏనుగు సుందరయ్య రామిరెడ్డి. రోటరీ ఆడిటోరియం నందు జరిగే వడ్డెర వృత్తిడారుల రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ పిలుపునిచ్చారు. తిరుపతి నగరం బీటీఆర్ కాలనీలో అన్నమయ్య కళాక్షేత్రం నందు ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం చల్లా చిన్న వెంకటయ్య గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఈనెల 27, 28 తేదీల్లో నెల్లూరు నగరం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఏనుగు సుందర్ రామిరెడ్డి రోటరీ ఆడిటోరియం నందు జరిగే వడ్డెర వృత్తిదాల సంఘం ప్రధమ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జూలై 27న ఉదయం 10 గంటలకు వీఆర్‌సి గ్రౌండ్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రదర్శన అనంతరం ఆడిటోరియంలో సభ జరుగుతుందని 28వ తేదీన ప్రతినిధుల సభ జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డెర్ల పై నిరంతరం దాడులు, వడ్డెర మహిళల పై అత్యాచారాలు హత్యలు లైంగిక వేధింపులు జరుగుతూనే ఉన్నాయని, వాటిని అరికట్టడానికి వడ్డెరలకు ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొని వచ్చి వడ్డెర్లకు, వడ్డెర వృత్తిదారులకు రక్షణ కల్పించాలని, వృత్తి రీత్యా మరణించిన వారికి 25 లక్షలు ఎక్స్ గ్రేస్ యో ప్రభుత్వం ఇవ్వాలని, వృత్తులలో నైపుణ్యత పెంచేదానికి ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని, వడ్డెర్ల జీవన ప్రమాణాలు మెరుగు పడటానికి ప్రభుత్వాలు



వారికి పనిముట్లుతోపాటు ఆర్థిక సహాయం అందించాలని, సంక్షేమ పథకాలను అమలు చేయడంలోనూ ప్రథమ పాత్ర పోషించాలని ఆయన డిమాండ్ చేశారు. యువతీ యువకులకు నిరుద్యోగ భృతి ఇచ్చి ఉన్నతి చదువులు చదువుకోడానికి అవకాశం కల్పించాలి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసినారు. కంకర క్వారీలపై, గ్రావెల్ గుట్టలపై, ఇసుక, మైనింగ్ గనులుపై వడ్డెరలకు హక్కు కల్పించాలని, ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్‌కు 1000 కోట్లు నిధులు విడుదల చేసి విధి విధానాలు ప్రకటించి ఆ నిధులను వడ్డెరలకు వడ్డెర వృత్తిదారుల అభివృద్ధి.. సంక్షేమంకు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చల్లా చిన్నవెంకటయ్య పసుపులేటి బాబు, గౌరవ అధ్యక్షులు మల్లె వెంకటముని, గౌరవ సలహాదారులు చల్లా వెంకటయ్య, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు




**బోగోలు, మేజర్‌న్యూస్ :** ప్రజల ప్రభుత్వం, మంచి పరిపాలన అందిస్తున్న ప్రభుత్వం అని హర్షిస్తున్న ప్రజలు, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ప్రభుత్వం. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు మండలం టీడీపీ నాయకులు బోగోలు మేజర్ పంచాయతీ లోని బేతనియపేట 194వ బూత్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం ఆయన సందర్భంగా ప్రజలకు అందిన పథకాలు సమస్యలు తెలుసుకునేందుకు తలపెట్టిన మహోన్నత కార్యక్రమం సుపరిపాలనలో తొలిఅడుగు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పనితీరు, వారి యొక్క సమస్యలు అడిగి అధిష్టానానికి తెలియపరిచేలా యాప్‌లో నమోదు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి చిలకపాటి వెంకటేశ్వర్లు, (ముంతాల వెంకయ్య), కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, యూనిట్ ఇంచార్జి గోచిపాతల సంజయ్, బూత్ కన్వీనర్ మర్లపాటి బాబు, కో కన్వీనర్ ఎండ్లూరి అనిల్, నాయకులు గోసాల శ్యాంసుందర్, ఎండ్లూరి ఫీలోమాన్‌రాజ్, అద్దంకి జయనందం, గుంటగాని రాజకుమార్, వినోద్, వంశీ, చంటి, బాబీ, చిట్టి, నితిన్ పాల్గొన్నారు.

## జువెలరీ షాపును ప్రారంభించిన.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని 54 డివిజన్ జనార్ధన్ రెడ్డి కాలనీలో వైసీపీ కార్యకర్త ముజీర్‌కు చెందిన జువెలరీ షాపును సోమవారం వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముజీర్ కి అభినందనలు తెలియజేశారు. ముజీర్ జువెలరీ వ్యాపారం మరింతగా అభివృద్ధి చెందాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను చంద్రశేఖర్ రెడ్డి పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ బాలకృష్ణారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు మొయిళ్ళ సురేష్, స్థానిక వైసీపీ నాయకులు అస్లాం, సలాం మస్తాన్, ఖయ్యూం, బాబా బాయ్, జేస్సేమ్మ ప్రకాష్, మున్నాభాయ్, ప్రసాద్, మహిత్, ఇనాయత్, 53వ డివిజన్ నేతలు పరందామయ్య ప్రసన్న, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకాణిని కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** నెల్లూరు చెముడుగుంటలోని సెంట్రల్ జైల్లో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం మూలాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డితో చంద్రశేఖర్ రెడ్డి పలు విషయాలు చర్చించారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** విద్యతోనే అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతారని సీనియర్ ఉపాధ్యాయులు నాగభూషణం పాఠశాల పూర్వ విద్యార్థి పి.మధుసూదన్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ సందాని భాషా లు పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రమైన ఏఎస్పేట లోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ కనపరచి ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు ఈ ప్రోత్సాహక బహుమతులలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన ఎండి అప్సాకు పొనుగోటి మధుసూదన్ రెడ్డి, మహేష్ రెడ్డి, వారి తండ్రి మనోహర్ రెడ్డి పదివేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి వైసీపీ ఆత్మకూరు నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ సంధాని బాష 10వేల రూపాయల నగదును అందజేశారు. అలాగే పాఠశాలలో ద్వితీయ స్థానం మార్కులు సాధించిన సోమల సంజీవనికి పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు నాగభూషణం వారి భార్య సత్యవతమ్మ గారి జ్ఞాపకార్ధంగా పదివేల రూపాయలు అందించడం జరిగింది. అలాగే సయ్యద్ సందానిభాష ద్వితీయ స్థానం సాధించిన సంజీవనికి 10వేల రూపాయలు ప్రోత్సాహకంగా నగదును అందజేశారు పాఠశాలలో తృతీయ స్థానంలో మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు మద్దు హనీప్రియ, జొన్నలగడ్డ మధులేఖలకు సయ్యద్ సందాని బాషా 6వేల రూపాయలు నగదును వీరందరికీ మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. నేను ఈ పాఠశాలలో చదువు కొని ఎంతో ఉన్న స్థానానికి చేరానని ఈ పాఠశాలలో మంచి వసతులతో కూడిన క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని మంచి విద్యార్థులుగా పెంపొందించాలని క్రమ శిక్షణతో మెలగాలని ఈ బహుమతిని మా తల్లిదండ్రుల పేరుమీద ఇస్తున్నాము. విద్యార్థులు ఎప్పుడు తల్లిదండ్రుల ను గురువులను గౌరవించాలని



తెలియజేశారు. అలాగే సయ్యద్ సందాని భాష మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి నా వంతు సహకారం అందచేస్తానని తెలిపారు గతంలో ఈ పాఠశాల విద్యార్థి ఎస్.కె అర్షియా పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించినందుకు 20వేల రూపాయలు నగదును అవార్డు ఇవ్వడం జరిగింది. అలాగే 10వ తరగతి విద్యార్థులందరికీ ఎగ్జామినేషన్ మెటీరియల్‌ను అందించడం జరిగింది. పిల్లల అభివృద్ధి కోసం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తారని సయ్యద్ సందాని బాషా తెలియజేశారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఈ.నాగభూషణం మాట్లాడుతూ.. పిల్లలకు గత రెండు సంవత్సరాల నుంచి 10వ తరగతిలో ఉత్తమ మార్కుల సాధించిన విద్యార్థులకు తన భార్య సత్యవతి గారి జ్ఞాపకార్ధంగా పదివేల రూపాయలు నగదు బహుమతి ని అందించి విద్యార్థులలో కాంపిటీషన్ స్పిరిట్ ని డెవలప్ చేయడానికి నావంతు సహకారం అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రోత్సాహక బహుమతులు అందజేసిన వారిని శాలువా కప్పి బొకేలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రధానోపా ధ్యాయులు కె.దొరస్వామి రెడ్డి కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు



- ప్రజలు, రైతులు తమ సమస్యల ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తాం
- మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో జలదంకి మండలంలోని 17 పంచాయితీలలో ప్రజల సమస్యలు, రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు జలదంకి మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన జలదంకి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి రైతుల సమస్యల గురించి పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ ప్రమీలతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రమీలను మండలంలో రైతుల సమస్యలు, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అమలుపై ప్రత్యేక దృష్టి సాధిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రతి ఇంటికి పింఛన్లు అందిస్తున్నారని అలాగే రైతు భరోసా కూడా త్వరలో అమలు చేస్తున్నారని అలాగే ఉచిత బస్సు ప్రయాణం కూడా ఆగస్టు 15న అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర పరిపాలన కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన తనయుడు లోకేష్ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుపరిపాలన పాలన దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. జలదంకి మండలంలో ని ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యలను సంబంధించిన పరిష్కరించి వారికి అండగా ఉంటామని ఆయన తెలిపారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా కందుకూరి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మాగుంట లేఔట్ నందు ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. పై సమావేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముక్కు. రాధాకృష్ణ గౌడ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్ వ్యాపారం రాష్ట్రంలో చాలా నెమ్మదించిందని దీని కారణంగా వ్యాపారం చేసే మధ్య వర్తులందరూ వ్యాపారం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అలాగే రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసిన యజమానులు కానీ, బిల్డర్లు కానీ వ్యాపారాలు సజావుగా సాగక నష్టాల్లో కూరుకు పోతున్నారని, ఎక్కడ వేసిన వెంచర్లు అమ్ముడు పోకుండా అక్కడే ఉండిపోతున్నాయని, ఎక్కడ కట్టిన బిల్డింగులు అక్కడే అమ్ముడు పోకుండా నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా రియల్ ఎస్టేట్ అనుబంధ రంగాలు కూడా వ్యాపారాలు లేక కుదేలయ్యాయని అన్నారు.కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఈ రంగాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించాలని కోరారు. రాబోవు రోజుల్లో దీనిపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం అనేక కార్యక్రమాలను తీసుకొని ప్రజలకు ప్రభుత్వానికి సంధానకర్తగా




వ్యవహరిస్తుంది అని తెలిపారు. అలాగే రియల్ ఎస్టేట్ లో మరియు రియల్ ఎస్టేట్ ఆఫీస్ లలో పనిచేసే ఉద్యోగస్తులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, తద్వారా జీత భత్యాలను కల్పించి ఆదుకోవాలని అన్నారు. అనంతరం రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా కందుకూరు. శ్రీనివాస తేజను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. అలాగే నూతనంగా బాధ్యతలు చేపట్టిన కందుకూరు శ్రీనివాస తేజ చాలా సంవత్సరాలుగా నెల్లూరు నగరంలో జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారులందరకు సుపరిచితులని రియల్ ఎస్టేట్ రంగంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని దాని కారణంగా రాబోవు రోజుల్లో ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉంటూ రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి కోసం అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.దణేష్ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామెర్ల. శివకుమార్, జిల్లా నాయకులు అవినాష్, ఉదయ్, మధు, ఇతర నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 39వ వార్డు సుపరిపాలన తొలిఅడుగు

**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో సోమవారం 39వ వార్డు సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమాన్ని వార్డు ఇంచార్జ్‌లు పొట్లూరి శ్రీనివాసులు, ప్రళయ కావేరి మల్లికార్జున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. అనంత మలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఆయన పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారా.. లేదా.. అని ప్రతి గృహానికి వెళ్లి తెలుసుకోవడానికి సమీక్ష సమావేశాన్ని నిర్వహించాలని వారి ఆదేశాల మేరకు కావులే నియోజకవర్గ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా.. పరిపాలనపై మీయొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకుని వారి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్రంలో నారా చంద్రబాబు పరిపాలన అభివృద్ధిలో ముందుకి సాగిపోతుందని అదే క్రమంలో కావలి నియోజకవర్గం కూడా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కన్వీనర్ చిత్తాడి శ్రీనివాసులు, రవి, శ్రీనివాస చార్యులు, రాజేష్, వార్డు నాయకులు మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పిస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు బంగ్లా సెంటర్ నందు ఏర్పాటు చేసిన ఎమ్మార్పిస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ముందుగా జెండా ఎగరవేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జ మందా వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లా ఎమ్మెస్పి అధ్యక్షులు పందిట అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించి నేటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకుని 31వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయాలని, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునివ్వడంతో, ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలియజేశారు. ఉద్యమం పురుడు పోసుకొని ఎన్నో ఒడిదుడుకులను, ఆటుపోటులను తట్టుకొని, మాదిగ జాతి గౌరవన్ని, నిలిపిన మహోన్నతమైన వ్యక్తి మందకృష్ణ మాదిగ అని వారు కొనియాడారు. మొదటి తరం ఉద్యమ నాయకులను వారు ఘనంగా శాలవా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మంద సుజాత, మండల నాయుకులు, గ్రామ కమిటీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆగ్రో చైర్మన్ కలిసిన దగదర్తి మండలం నాయకులు



**కావలి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలంలో సోమవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పలు సమస్యలపై సోమవారం వారి స్వగృహానికి చేరుకొని కలిశారు. వివిధ సమస్యలపై కొద్దిసేపు చర్చించుకున్నారు. అలాగే దగదర్తి మండల అభివృద్ధి గురించి కూడా మాట్లాడుకున్నారు. అనంతరం మాలేపాటి బ్రదర్స్ మాట్లాడుతూ.. నమ్ముకున్న ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తామని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, అలాగే టిడిపి నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అన్ని విధాల అండగా ఉంటామని వారు తెలిపారు. మండలంలో వివిధ సంస్థలపై వచ్చిన వారికి భోజనం ఏర్పాటు చేశారు. వీటితోపాటు మండల పార్టీ నాయకులు సుధాకర్, కంచర్ల కృష్ణ,పేపాల్ సూరిబాబు, వట్టిగుంట గోపాల్, ముప్పాల వెంకటేశ్వర్లు, వర్ధిని కృష్ణ, ఏడుకొండలు దిండిగం పంచాయతీ నుండి కోనంకి శివయ్య, చెన్నూరు పంచాయతీ వి.రమణయ్య, అంకబాబు, సీనయ్య, వెంకటరావు, తడకలూరు పంచాయతీ నుండి పెళ్లూరు వెంకటేశ్వర్లు, తురిమెల్లా పంచాయతి నుండి అల్లం రమేష్, హరి, బ్రహ్మ, పెదపుతేడు పంచాయతీ నుంచి గోపాలయ్య, లింగాలపాడు గ్రామం నుండి వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, ఎలమంచిపాడు పంచాయతీ పరంధామయ్య, రవి రంగసముద్రం నుండి ప్రభాకర్, మారెపాడు కృష్ణ కాట్రాయిపాడు ఎల్.మల్లికార్జున మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అక్కడి ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది.

# వీఆర్ మున్సిపల్ హై స్కూల్‌ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్



## విద్యార్థులను ఉత్సాహపరిచిన మంత్రి లోకేష్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలో వీఆర్(వెంకటగిరి రాజా వారి) మున్సిపల్ కార్పోరేష్ హైస్కూల్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఎంతోమంది ప్రముఖులు చదువుకున్న వీఆర్ హైస్కూల్ గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురై మూతపడింది. 1875లో నగరం నడిబొడ్డున 12 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన పాఠశాలలో స్థానికులతో పాటు పొరుగు జిల్లాల నుంచి వచ్చి ఎంతోమంది విద్యార్థులు చదువుకున్నారు. ఈ పాఠశాలలోనే చదువుకున్న పురపాలక శాఖ మంత్రి నారాయణ చొరవ తీసుకుని రూ.15 కోట్ల వ్యయంతో పాఠశాలను ఆధునీకరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దిన వీఆర్ మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ ను పురపాలక శాఖ మంత్రి నారాయణతో కలిసి మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.షరణితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. పీ-4 స్ఫూర్తితో డీఎస్ ఆర్ గ్రూప్స్ నిధులతో మూలాపేటలో బాలికల ఉన్నత పాఠశాల, వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో ఆర్ ఎస్ ఆర్ మున్సిపల్ హైస్కూల్ లో మౌలిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన చేశారు. ముందుగా కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పాఠశాల సిబ్బంది ఘనస్వాగతం పలికారు. భిక్షాటన చేసే ఇద్దరు చిన్నారులకు మంత్రి నారా లోకేష్ అడ్మిషన్ కల్పించారు. వీఆర్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి నారా లోకేష్ ముందుగా పాఠశాలలో తమకు చదువు చెప్పించాలని గత శనివారం కమిషనర్‌ను అభ్యర్థించిన ఇద్దరు చిన్నారులు సీహెచ్ పెంచలయ్య, వి.వెంకటేశ్వర్లకు తన చేతుల మీదుగా అడ్మిషన్ ఫారాలను ఏవో వెంకటరమణకు అందజేశారు. చిన్నారుల విద్యాభ్యాసానికి అండగా నిలుస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. చిన్నారులు కష్టపడి బాగా చదువుకోవాలని, భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. పాఠశాల మొత్తం కలియతిరిగి విద్యార్థులతో నారా లోకేష్ కాసేపు వారితో ముచ్చటించారు. అత్యాధునిక వసతులతో ఏర్పాటుచేసిన వీఆర్ మున్సిపల్ హైస్కూల్



తరగతి గదులను మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. పాఠశాల మొత్తం కలియతిరిగి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉత్సాహపరిచారు. యాక్టివిటీ రూమ్, కెమిస్ట్రీ ల్యాబ్, బయాలజీ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, హైడ్రోపోనిక్స్ ల్యాబ్, రోబోటిక్ లాబ్, లైబ్రరీ, డాన్స్, మ్యూజిక్, డ్రాయింగ్ రూమ్ లు పరిశీలించారు. ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరితో ఫోటోలు దిగారు. అనంతరం ఆధునిక సదుపాయాలతో ఏర్పాటుచేసిన పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. క్రికెట్, వాలీ బాల్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

### పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ఒక్కటే ఏకైక సాధనం

పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ఒక్కటే ఏకైక సాధనం అని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రపంచాన్ని విద్య ఏ రకంగా మారుస్తుందని ఏడో తరగితి చదివే పర్ణిక్ సాయి ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌ను ప్రశ్నించారు. ఇందుకు మంత్రి సమాధానం ఇస్తూ మంచి ప్రశ్న అడిగావు. పేదరికం నుంచి బయటపడాలంటే విద్య ద్వారానే సాధ్యం. చదువు ద్వారానే ఉన్నతస్థానానికి వెళ్లగలం. ఎడ్యుకేషన్, ఇమ్మిగ్రేషన్ బలమైన సాధనాలు. నువ్వు కంపెనీ ప్రారంభించి పది మందికి ఉద్యోగాలు కల్పించాలని పర్ణిక్ సాయిని ఉత్సాహపరిచారు.

### వాల్ ఆఫ్ గ్రాటిట్యూడ్ అంటే ఏమిటి?

తరగతి గదులు పరిశీలన సందర్భంగా 'వాల్ ఆఫ్ గ్రాటిట్యూడ్' అంటే ఏమిటని ఐదో తరగతి విద్యార్థినిని మంత్రి లోకేష్ ప్రశ్నించారు. మనం ఈ స్థాయికి రావడానికి కారణమైన వారికి కృతజ్ఞతలు తెలపడం అని వివరించారు. తాను ఈ స్థాయికి రావడానికి తన తల్లి కారణమని ఈ సందర్భంగా చెప్పారు. తానే క్రమశిక్షణ నేర్పించారని, ఆమె వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. విద్యార్థులు తన చిత్రంతో రూపొందించిన ఆటన్ క్రాఫ్ట్ పై మంత్రి నారా లోకేష్ సంతకం చేశారు. కోయంబత్తూర్ తర్వాత వీఆర్ స్కూల్ లో ఏర్పాటుచేసిన రెండో హైడ్రోపోనిక్స్ ల్యాబ్ ను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు హైడ్రోపోనిక్స్ విధానంపై ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. మట్టి లేకుండా నీరు, కొబ్బరి పీచుతో మొక్కలను పెంచడమే హైడ్రోపోనిక్స్ విధానం అంటూ విద్యార్థులు మంత్రి లోకేష్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.షరణి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ ఓ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.























విద్యాసంస్థల ద్వారా ఎదిగిన తర్వాతే..

# మంత్రి నారాయణ రాజకీయాల్లోకి వచ్చారు

## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వీఆర్ హైస్కూల్ మున్సిపల్ హైస్కూల్‌గా ఎలా మారిందో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, కమిషనర్ చెప్పాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పాలని కోరారు. వీఆర్ హై స్కూల్‌కు అప్పట్లో వెంకటగిరి రాజాలు తమ పేరు పెట్టమని 50వేల రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. అయితే ఆ నిధులు వీఆర్ హై స్కూల్‌కు వారు ఇచ్చిన దాఖలు లేదన్నారు. వారు నిధులు ఇవ్వలేదని వెంకటగిరి రాజా పేరును తొలగించ లేదన్నారు. సోమవారం నూతనంగా ఆధునికరించిన వీఆర్ మున్సిపల్ హై స్కూల్ ప్రారంభం సందర్భంగా వీఆర్సీ మైదానంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్ ముందు ఘాటుగా ప్రస్తావించడంతో ఒక్కసారిగా వేదిక మీద ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీ ఇస్తు పోయారు. మంత్రి నారాయణ ఎన్నికల సమయంలో 80వేల గృహాలు తిరిగానని చెబుతున్నారని, నెల్లూరు రూరల్‌లో కూడా అంతే స్థాయిలో నివాసాలు ఉన్నాయని అక్కడ పేద ప్రజల పిల్లలందరికీ విద్య అందాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఆధిపత్యం వల్ల ప్రభుత్వ పాఠశాలలు, మునిసిపల్ స్కూల్‌లు కనుమరుగవుతున్నాయని తెలిపారు. వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులకు ఎన్నో కార్పొరేట్ సంస్థలు, బ్యాంకులు తమ వంతు సిఎస్ఆర్ ఫండ్స్ అందించాయన్నారు. వీఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ పేరు మార్చడంపై మంత్రి ఆనం అభ్యంతరం వ్యక్తం చేశారు. వీఆర్ హై స్కూల్ అభివృద్ధికి మున్సిపల్ మంత్రి సహకరిస్తే మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్‌గా ఎలా మారుస్తారని మంత్రి సూటి ప్రశ్న వేశారు. ఈ స్కూల్లో కార్పొరేషన్ నిధి ఎక్కడ ఉందని నెల్లూరు నగర కమిషనర్ దీనికి సమాధానం చెప్పాలని వేదికలోనే ప్రశ్నించారు. పిఆర్ విద్యాసంస్థలు ఆనం కుటుంబం పర్యవేక్షణలో ఉన్నాయని గత వైసీపీ ప్రభుత్వం తమపై కక్షతో మేనేజింగ్ కమిటీ అధ్యక్ష పదవి నుంచి తొలగించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్కూళ్లను మంత్రి నారాయణ దత్తత తీసుకోవాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థల ద్వారా ఎదిగిన తర్వాతే.. మంత్రి నారాయణ రాజకీయాల్లోకి వచ్చారని వివరించారు. తమ కుటుంబం మొదటి నుంచి రాజకీయాల్లోనే ఉందని పేర్కొన్నారు

## మండలంలో ప్రజా ప్రతినిధుల సర్వసభ్య సమావేశం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనం నందు గల సమావేశపు హాలు వద్ద సోమవారం నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో ఎదుర్కొంటున్న సమస్యలపై నూతనంగా చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, జిల్లా ప్రాదేశిక సభ్యులు, గ్రామ పంచాయితీ సర్పంచ్‌లతోపాటు తహసిల్దార్ సుభద్ర, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో సిహెచ్ రవీంద్రబాబు, డిప్యూటీ ఎంపీడీవో నారాయణ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ అధికారిణి హైమావతి, ఏపీఓ సురేంద్ర బాబు, హౌసింగ్ ఏఈ శ్రీను, పశు వైద్య అధికారి సుధీర్, విద్యుత్ శాఖ అధికారులు,వైద్య అధికారులు, వివిధ శాఖల మండల అధికారులు, ఎంపీపీ పెంచలమ్మ, పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు నోట్ రమణారెడ్డి, సుబ్రమణ్య నాయుడు, అరగుంట ప్రసన్న కుమార్ రెడ్డి, కరణం శ్రీనివాసులు, గిద్దలూరు శ్రీనివాసుల నాయుడు, యోగి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను విస్తృతంగా పర్యవేక్షన : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ రెండవ రోజైన సోమవారం నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ప్రాంగణంలోని పరిసరాల్లో విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పర్యవేక్షించారు. దర్గా ప్రాంగణంలోని అన్నదాన శిబిరాల వద్ద శుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాడి పడేసిన ప్లేట్లు, గ్లాసులను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సిబ్బంది కోసం భోజనాలు తయారు చేసే ప్రాంతాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ, ఇతర ప్రయివేటు ఆసుపత్రుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాల పరిసరాలు అత్యంత పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని శానిటేషన్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. స్వర్ణాల తీరంలో రొట్టెలు మార్చుకునే ప్రాంతమంతా అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వహణ పనులను సంబంధిత విభాగాల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. దర్గా ప్రాంగణంలో ఎన్టీఆర్ సుజల మంచినీటి కేంద్రాల ద్వారా నిరంతరం సేవలను అందించాలని, మంచినీటి కేంద్రాల సమీపంలో పరిశుభ్రతను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. రొట్టెలు మార్చుకునే స్వర్ణాల చెరువు తీరంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు చెరువులో ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్వర్ణాల తీరంలో మహిళా భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుని రొట్టెల పండుగ నిర్వహణను విజయవంతం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ఈనెల 9వ తేదీన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున కోరారు. సోమవారం సమ్మె జయప్రదం కోసం బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, పోస్ట్ ఆఫీస్, పలు బ్యాంకులలో సిబ్బందిని కలిసి సమ్మెలో పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. కేంద్రంలోని ప్రభుత్వ నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఈ సమ్మె చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 9వ తారీఖున బుచ్చిరెడ్డిపాళెం తహశీల్దార్ కార్యాలయం వద్ద నుండి బస్టాండ్ వరకు ప్రదర్శన జరుగుతుందని, ఈ ప్రదర్శనలో కార్మికులు, ఉద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజు జొన్నలగడ్డ వెంకమ రాజు రైతు సంఘం నాయకులు గండవరపు శ్రీనివాసులు, పుత్తేటి మల్లికార్జున గరికపాటి సురేష్, సిఐటియు మండల అధ్యక్షులు మునీర్ అహ్మద్, సిపిఎం పార్టీ నాయకులు పోతంశెట్టి శ్రీనివాసులు షేక్ ఖాదర్ బాషా, పడవల సుబ్రహ్మణ్యం, ఆవాజ్ నాయకులు షేక్ జానీ భాష తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బ్రాహ్మణ క్రాకలో వెలిసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుండి ఈనెల 13వ తేదీ వరకు నిర్వహించినునట్లు ఆలయ చైర్మన్ మేకల శ్రీనాథ్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. 8వ తేదీ సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే 9వ తేదీ స్వామివారికి శేష వాహనోత్సవం, హనుమంత సేవ పదవ తేదీ మోహిని ఉత్సవం, గరుడసేవ 11వ తేదీ గజవాహనం గ్రామోత్సవంతో పాటు సాయంత్రం స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 12వ తేదీ అశ్వ వాహనం గ్రామోత్సవం రథోత్సవం ఉంటాయన్నారు. 13వ తేదీ చివరి రోజు 108 కళసాలతో స్వామివారికి అభిషేకం, చక్ర సానం, పుష్ప యాగం, ఏకాంత సేవ, తదితర పూజ కార్యక్రమం జరుగుతాయని తెలిపారు. అలాగే ప్రతిరోజు ఆలయంలో బలిహర్న, నిత్య హోమ పూజలు ఉంటాయన్నారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు సేకరించి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ బ్రహ్మోత్సవ వేడుకలకు ఉదయగిరి, కావలి ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, దగ్గు మాటి వెంకట కృష్ణారెడ్డి, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆలయ చైర్మన్ తెలిపారు.

## దెబ్బతిన్న రహదారుల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలో దశాబ్దాల క్రితం నిర్మించి దెబ్బతిన్న సిమెంట్ రోడ్లను పంచాయతీరాజ్ డీఈ సీహెచ్ మణికుమార్, ఏఈ శ్రీనివాసరాజులు సోమవారం టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలోని నాగులబావి వీధి, వాల్మీకివీధి, యాదవపాళెం, దిలావర్బావి వీధి, బ్రాహ్మణవీధుల్లో ఇటీవల ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దెబ్బతిన్న సిమెంట్ రహదారులను పరిశీలించారన్నారు. వాటి ప్రాంతంలో నూతన రహదారులకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో సిబ్బందిచే రహదారుల నిర్మాణానికి కొలతల సేకరించడం జరిగిం దన్నారు. నిధులు మంజూరు కాగానే రహదారుల నిర్మాణానికి చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ చింతన బోయిన బయ్యన్న, టీడిపీ నాయకులు రియాజ్, ఉప్పుటూరి పెదవెంకటయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను జయప్రదం చేయండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా వింజమూరు మండల వైసీపీ కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్‌లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారన్నారు. కావున మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు అదేవిధంగా ప్రతి పంచాయతీలోని వైఎస్ విగ్రహాల వద్ద పూలమాలలు వేసే నివాళులర్పించాలని కోరారు.

# సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం దాతృత్వం..

- సింహపురి చిల్డ్రన్స్ హెూం..
- బియ్యం, ఫలసాయం సరుకులు అందజేత

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** సామాజిక, మానవీయ, పరోపకార సేవాకార్యక్రమాలతో దూసుకుపోతున్న సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవా కమిటీ నాయకులు సోమవారం నగరంలోని సింహపురి చిల్డ్రన్స్ హెూమ్లో ఆశ్రయం పొందుతున్న అనాధ విద్యార్థుల సహాయార్థం బియ్యం. ఫలసాయం సరుకులు, బిస్కెట్స్, చిక్కీలు అందజేసి మరో మారు తమతమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్యయాదవ్ మాట్లాడుతూ.. మానవ సేవే.. మాధవ సేవ అన్న నినాదం ప్రతి ఒక్కరికీ ఆచరణీయం కావాలని, అనాధ పిల్లలకు ఆపన్న హస్తమందించి ఆదుకునేందుకు సహృదయులైన దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కృషి, పట్టుదలకు, క్రమశిక్షణ తోడైతే విజయం వెన్నంటే ఉంటుందన్నారు. సింహపురి చిల్డ్రన్స్ హెూమ్లో ఆశ్రయం -పొందుతున్న ప్రతివిద్యార్థి చక్కగా చదువుకొని ఉన్నతశిఖరాలకు ఎదగాలని. ఉజ్వల భవిష్యత్కు బాటలు వేసుకోవాలని సూచించారు. సింహపురి చిల్డ్రన్స్ హెూమ్లో సంరక్షింపబడుతున్న బాలబాలికల పట్ల ఎంతో భాధ్యతగా సేవలందిస్తున్న నిర్వాహకుడు శివకుమార్కు అభినందనలు తెలిపారు. ఏపా రాష్ట్ర ప్రభుత్వం



చొరవ చూపి అనాధ పిల్లల కొరకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యాహక్కు చట్టం ప్రతిష్టను కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు దిగజారుస్తున్నాయని, అర్హులైన పేదవిద్యార్థులకు సీట్లు వచ్చినా.. ప్రవేశాలు కల్పించకుండా పొంతనలేని సమాధానాలతో తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఇటువంటి పాఠశాలలపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం సేవాకమిటీ నాయకులు ఓ మాధవరాజు, కృష్ణ, సింహపురి చిల్డ్రన్స్ హెూమ్ నిర్వాహకుడు శివకుమార్, అనాధ విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా పిటీఎం 20 ఘనంగా నిర్వహించాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మెగా పిటీఎం 2.0 ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు వింజమూరు మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 48, ప్రైవేట్ పాఠశాలలు 14 మొత్తం 62పాఠశాలలు ఉన్నాయి. గతంలో ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే మెగా పిటీఎం నిర్వహించేవారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలలలో కూడా మెగా పిటీఎం కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయ సమావేశమందిరంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎంఈఓ ఎం.మధుసూదనరెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని అన్నీ పాఠశాలలలో ఘనంగా మెగా పిటీఎం 2.0 నిర్వహణకు ఏర్పాట్లు చేయవలసినది గా సూచించడమైనది. ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో ఒక మొక్కను వారి నివాసం నందు నాటి సంరక్షించవలసినదిగా భాద్యతను ఉపాధ్యాయులు అప్పగించాలని తెలియజేశారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లీప్ యాప్‌లో విట్నెస్ రిజిస్ట్రేషన్, మొక్కల రిజిస్ట్రేషన్ విధిగా చేయవలసినదిగా కోరడమైనది. మెగా పిటీఎం జూలై 10వ తేది జరుగుతుంది. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థులను, దాతలను ప్రజా ప్రతినిధులను, తల్లి దండ్రులను ఆహ్వానించాలని తెలియజేశారు. ఈసమావేశంలో అన్నీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీఆర్ఎంటి జలీల్ పాల్గొన్నారు.

# చట్టపరంగా విచారణ జరిపి న్యాయం చేయండి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించారు. ఈ పిజిఆర్ఎస్‌లో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ద్వారా 47 ఫిర్యాదులు అందాయి. కావలి డిఎస్పీ శ్రీధర్ ఫిర్యాదుదారుల నుంచి వినతులు స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి చట్టపరంగా విచారణ జరిపి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని పరిధిలోని పోలీసు అధికారులు ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిటిసి సీఐ నాగేశ్వరమ్మ, ఎస్బీ-2 సిఐ శ్రీనివాస్ రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



▸▸ జలదంకి పరిధికి చెందిన మహిళను తన భర్త మద్యానికి బానిసై ప్రతిరోజు దుర్భాషలాడుతూ తనను, తన పిల్లలు యొక్క కనీస అవసరాలు కూడా చూసుకోకుండా ఇంటికి రాకుండా ఇబ్బందులు గురి చేస్తున్నాడని అదేవిధంగా చిన్న బజారు పరిధికి చెందినటువంటి మహిళను తన భర్త తన తల్లిదండ్రులతో కలిసి వేధించి, అదనపు పట్నం కోసం ఇబ్బందులు గురి చేస్తూ, ఇంటి నుండి గెంటి వేశారని విచారించి, కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు.

▸▸ నవాబ్ పేట పరిధికి చెందిన వృద్ధ దంపతులను తన కుమారుడు వెంకటేశ్వర్లు తనని తన భార్యని దుర్భషలాడుతున్నాడని, అనారోగ్యంతో ఇద్దరూ బాధపడుతున్నారని, పని చేసుకోలేని స్థితిలో ఉన్నామని, అదే విధంగా కావలి పరిధికి చెందినటువంటి ఒంటరి వృద్ధురాలిని ఆస్తి కోసం మనవడు, కోడలు, వారి కుటుంబ సభ్యులు తన పేరు మీద ఉన్న ఇల్లు రాసి ఇవ్వాలని దాడి చేశారని, బెదిరిస్తున్నారని, కొడుకు లేడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸▸ కావలి టూ టౌన్ పరిధికి చెందినటువంటి వ్యక్తిని, తిరుపతికి చెందిన జయప్రకాష్ అనే వ్యక్తి బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి 14 లక్షలు నగదు తీసుకొని 8నెలల నుండి ఉద్యోగం ఇప్పించకుండా, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸▸ కందుకూరు పరిధికి చెందినటువంటి వ్యక్తిని, ఒంగోలు కొత్త పట్నం పరిధికి చెందిన ఆశా రాణి అనే మహిళ ఆన్లైన్ లో వ్యాపారం చేస్తే అధిక లాభాలు వస్తాయని, యూరోలుగా మారుస్తానని నమ్మించి, 12.70 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు, నగదు ఇవ్వట్లేదని, మోసపోయానని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸▸ జలదంకి పరిధికి చెందినటువంటి మహిళను ఒక వ్యక్తి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, బలవంతం చేశాడని కేసు నమోదు అయినట్లు, అతనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని కోరారు.

▸▸ పొదలకూరు పరిధికి చెందినటువంటి మహిళను, అదే ప్రాంతానికి చెందిన శ్రీనివాసులు అతని సహచరులు ఆరు మంది కలిసి పొలం హద్దుల వివాదం జరిగినట్లు, అడ్డు వచ్చిన తన కుమార్తె మీద కూడా దాడి చేశారని, విచారించి వారి మీద తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్‌పై ఒకరోజు శిక్షణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పంచాయతీ అడ్వాన్స్ మెంట్ ఇండెక్స్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల తొమ్మిదో తేదీన ముత్తుకూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగమణి సోమవారం తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు శిక్షణ జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొనాలని ఎంపీడీవో తెలిపారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు ముత్తుకూరు(మూడు) కృష్ణపట్నం, పంటపాలెం, నారికేళ్ళపల్లి, దొరువుల పాలెం, మల్లూరు గ్రామ సచివాలయాలు, వెలుగు కార్యాలయంలో బ్రహ్మదేవం (రెండు) తాళ్లపూడి, వల్లూరు, పొట్టెంపాడు, నేలటూరు, పిడతా పోలూరు, ముసునూరు వారి పాలెం సచివాలయాల సిబ్బంది హాజరు కావాలన్నారు. శిక్షణ సమయంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

## మంత్రి లోకేష్ తిరుగు ప్రయాణం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నెల్లూరు జిల్లా నుంచి రేణిగుంటకు ప్రయాణం చేస్తున్న సందర్భంగా ఆయనను ఘనంగా సాగనంపేందుకు తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున ముత్తుకూరు నుంచి సోమవారం వెళ్లారు. ముత్తుకూరు మండల కేంద్రం నుంచి ద్విచక్ర వాహనాల్లో తెలుగు యువతతోపాటు పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సర్వేపల్లి క్రాస్ రోడ్ వద్దకు చేరుకున్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలతో అక్కడికి వెళ్లారు. జై తెలుగుదేశం జై లోకేష్ బాబు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఏడుకొండలు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎమ్మార్పీఎస్31 ఆవిర్భావ దినోత్సవం, మందాకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా మండలంలోని గన్నేపల్లి, ఉదయగిరి పట్టణంలోని మాదిగపాలెం, బస్టాండ్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ జండాలను ఆవిష్కరించి కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో జనం విజ్ఞాన వేదిక షేక్ నాయకులు దస్తిగిరి అహ్మద్ టీడీపీ మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, గన్నేపల్లి సర్పంచ్ వెంకట స్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు బకీరు జాషువా, బెజవాడ బాలగురవయ్య మాదిగ గడ్డం రాజా మాదిగ నల్ల పోగు హజరత్ మాదిగ గొల్లపల్లి వెంకటేష్ మాదిగ, దాసు మాదిగ శ్రీనివాస్ మాదిగ రూబేను మాదిగ గడ్డం నాయుడు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగకు తండోపతండాలుగా వస్తున్న భక్తులు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రెండో రోజు సోమవారం రొట్టెల పండుగకు భక్తులు భారీగా తరలివచ్చారు. కోర్కెలు నెరవేరాక భక్తులు స్వర్ణాల చెరువులో రొట్టెలు మార్చుకుంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కొత్త కోర్కెలు తో వచ్చేవారు రొట్టెల కోసం బారీగా తరలివస్తున్నారు. దర్గా దర్శనార్థం వచ్చే భక్తులు విశేషంగా తరలి వస్తున్నారని దర్గా కమిటీ వారు తెలిపారు. పోలీసు శాఖ వారు నిరంతరం భక్తులకు అందుబాటులో ఉండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. కార్పొరేషన్, వైద్య సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారు. పలువురు ప్రముఖులు, స్థానిక నేతలు దర్గాను సందర్శించారు.

# కూటమి ప్రభుత్వంపైనే.. నిరుద్యోగుల ఆశలు

- 24 కండలేరుముంపుబాధిత గ్రామాలు..
- 5432 అవార్డ్డరుల కుటుంబాలు
- ప్రకటనలకే పరిమితమవుతున్న ఇంటికో ఉద్యోగం
- ప్రభుత్వాలు మారుతున్నాభర్తీకి నోచుకోని పోస్టులు
- ఎదురుచూపులతోనే యవ్వనం నుంచి వృద్ధాప్యంలోకి
- వారసులకైనా ఉద్యోగాలిచ్చి ఆదుకోవాలంటూ వేడుకోలు



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** తెలుగుగంగలో అంతర్భాగమైన కండలేరు రిజర్వాయర్ నిర్మాణ సమయంలో ఇల్లు వాకిలి, జీవనాదార మైన భూములు కోల్పోయిన ముంపు గ్రామీణ ప్రాంతాల బాధితుల కుటుంబాల్లో ఒకరికి చొప్పున ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామంటూ అప్పటి ప్రభుత్వాలు జీవోల రూపంలో హామీలు ఇచ్చాయి. కార్యాచరణ అమలులో భాగంగా 800కి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉంది. 1983 నుంచి 2025 వరకు ఐదేళ్ల కొకసారి కొత్త ప్రభుత్వాలు ఏర్పాటైన ప్రతిసారి ఉద్యోగావకాశాలు కల్పిస్తారనే కోటి ఆశలతో ఎదురుచూసిన కండ లేరు ముంపు బాధిత నిరుద్యోగులు కాలక్రమేణ యవ్వనం నుంచి వృద్ధాప్యం లోకి వెళ్లిపోతున్నప్పటికీ.. కొందరైతే గతించి పోయినప్పటికీ ప్రభుత్వాలు జీవోల రూపంలో హామీలు ప్రకటించిన ఇంటికో ఉద్యోగం కల నెరవేరడం లేదన్నది నగ్నసత్యం. ఈపరిస్థితుల్లో తమ పిల్లలకైనా ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలనే విజ్ఞాపనలు 24 ముంపుబాధిత గ్రామాలకు చెందిన 5432 అవార్డ్డరుల కుటుంబాల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారదర్శక పాలనకు పెద్దపీటవేస్తున్న కూటమి ప్రభుత్వంపై కండలేరు ముంపుబాధిత నిరుద్యోగుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కండలేరు జలాశయం కింద ఉన్న 24 ముంపుబాధిత గ్రామాలు.. 5432అవార్డ్ దారుల కుటుంబాలకు సంబందించి మొదటి, రెండవ జాబితాల కింద ఇప్పటి వరకు కేవలం 161 మంది లబ్దిదారులకు మాత్రమే చిరుద్యోగాలతో అవకాశాలు లభించాయి. ఈ ప్రకారం మొదటి జాబితాలో 165 మందికిగా నూ 135 మందికి, అలాగే రెండవ జాబితాలో 105 మందికిగానూ 20 మంది అవార్డుదారులైన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. ఈ ప్రకారం కార్యాచరణ అమలులో భాగంగా మొదటి, రెండవ విడతలకు సంబందించి పెండింగ్లో ఉన్న 2000 దరఖాస్తులకు సంబంధించి 800 బాధిత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉంది. ప్రక టనలకే పరిమితమవుతున్న ఇంటికో ఉద్యోగం జీవో.. ప్రభుత్వాలు మారు తున్నా భర్తీకి నోచుకోని పోస్టులు.. ఎదురుచూపులతోనే తాము యవ్వనప్రా యం నుంచి వృద్ధాప్యంలోకి వెళుతున్ననేపథ్యాల దృష్ట్యా కనీసం విద్యాభ్యా సాలు పూర్తి చేసి నిరుద్యోగులుగా కాలంవెళ్లదీస్తున్న తమ కుటుంబ వారసు లకైనా ఉద్యోగాలిచ్చి ఆదుకోవాలంటూ పలువురు బాధిత నిరుద్యోగులు వేడుకుంటున్నారు. ఇదిలా ఉండగా సీనియారిటీ ప్రకారం ఉద్యోగాలు ఇచ్చిఖాళీలు భర్తీ చేసే పరిస్థితులు కనిపించడంలేదనే ఆందోళనకు గురై సహనం కోల్పోయిన దాదాపు 500 మంది లబ్దిదారులు ఉద్యోగాలు ఇవ్వ లేని పక్షంలో నష్టపరి హారం కింద నగదు చెల్లించాలని కోరుతూ హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. కండలేరు రిజర్వాయర్ నిర్మాణ సమయంలో సర్వం కోల్పోయిన బాధిత 24 గ్రామీణ ప్రాంతాల ప్రజల కుటుంబాల్లో ఇంటికో ఉద్యోగం కల్పించే విషయంలో తిరుగుతున్న మలుపులు, జరుగు తున్న ఆలస్యం..మరో వైపు కోర్టు పెండింగ్లు వెరచి అధికారులపై ఒత్తిళ్ల భారం పెరుగుతుండటం.. మరో వైపు అర్హులైన నిరుద్యోగులను సందిగ్ధంలో పడేసేందుకు కారణమవుతున్నట్లు తెలుస్తోంది. సుపరిపాలనలో తొలి అడు గుతో విశేష ప్రజాధరణ చూరగొన్న కూటమి ప్రభుత్వం సానుకూల స్పందన దృష్టిసారిస్తే చక్కటి ఉద్యోగ అవకాశాల కల్పనతో కండలేరు నిరుద్యోగుల ఆశలు ఫలిస్తాయనే ఆత్మవిశ్వాసంతో ఎదురు చూస్తున్నట్లు 24 ముంపు బాధిత గ్రామాలకు 5432 అవార్డ్రుల కుటుంబాల ప్రజలు చెబుతున్నారు.

# నెలాఖరులోగా మార్కెట్ యార్డులు, దేవాలయ కమిటీలను భర్తీచేస్తాం




- పనిచేసే వారికే పదవులు ఇస్తాం, ఈ విషయంలో రాజీపడే ప్రసక్తిలేదు
- ఎంతోమంది కార్యకర్తల త్యాగాల ఫలితమే ఈరోజు మన అధికారం
- నిర్ణయాల్లో తప్పులుంటే సరిదిద్దుకుంటాం.. వినడానికి సిద్ధంగా ఉన్నాం
- నెల్లురు ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో పనిచేసే వారికి, కష్టపడే వారికే పదవులు ఇస్తాం, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తిలేదు, కేడర్‌ను బలోపేతం చేసేందుకు కార్యక్రమాలు రూపొందిస్తున్నాం. గతంలో మాదిరి మరోసారి నష్టపోవడానికి సిద్ధంగా లేం, 4నెలలకోసారి యావత్ కేడర్ ప్రజల్లోకి వెళ్లేలా కార్యక్రమాలను రూపొందిస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు అనిల్ గార్డెన్స్‌లో సోమవారం జరిగిన ఉత్తమ కార్య కర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గతంలో జరిగిన పొరపాటు మళ్లీ జరగనీయద్దు, తప్పులు జరిగితే సరిదిద్దుకుంటామని చంద్రబాబు కూడా చెబితే వింటారని తెలిపారు. నాలుగోసారి సిఎం అయినా వినడానికి సిద్ధంగా ఉన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈ నెలా ఖరులోగా ఎఎంసిలు, దేవాలయ కమిటీలు పూర్తిచేస్తాం. కోటిమంది సభ్యు లుగల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం పార్టీ. సొంత కార్యకర్తలను కారు కింద తొక్కేసిన నేత రాష్ట్రంలో ఉన్నారు. కనీసం ఇంటికి వెళ్ళి పరామర్శిం చడానికి కూడా జగన్‌కి మనస్సు రాలేదన్నారు. అదే చంద్రబాబు కందు కూరు వెళ్లినపుడు తొక్కిసలాట జరిగితే ఇంటింటికీ వెళ్లి క్షమాపణ చెప్పారు. మనకి వాళ్లకు వ్యత్యాసం అదే. ఈరోజు మన అధికారం వెనుక ఎంతో మంది త్యాగాలు దాగి ఉన్నాయి. బాబుని 53రోజులు జైలుకు పంపి వేధిం చారు. పోలీసులు తనపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే ఆలోచించి ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకోని వెళ్లాలని కోరారు. యువగళం పాద యాత్రలో చాలామంది తనతో నడిచారు. మార్పు నెల్లూరు నుంచే మొద లైంది. పాదయాత్రలో ప్రధానంగా పనిచేసిన వారిని గుర్తించాలని కోరారు, సభ్యత్వం, మన టిడిపి వంటి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వ హించిన ఉత్తమ కార్యకర్తలతో గత ఏడాదికాలంగా సమావేశమవుతున్నా.. నాయకులు కార్యకర్తల స్వరం వినాలి, కార్యకర్తే అధినేత అని నమ్మి వారికి పెద్దపీట వేస్తున్నాం. 2013నుంచి పార్టీలో నేను క్రియాశీలకంగా ఉన్నా, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు పార్టీ కార్యక్రమా లన్నీ ప్రతి కార్యకర్త డోర్ టు డోర్ వెళ్లాలి. ప్రతిపక్షంలో ఉండగా టెక్నాల జీతో జోడించి కార్యక్రమాలు నిర్వహిస్తే ఫలితాలు వచ్చాయి. అధికారంలోకి వచ్చాక కూడా అదే ఒరవడి కొనసాగిస్తున్నాం. కార్యకర్తలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములై కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ఒకే ఒక్క జిఓతో 10వేలకోట్లు తల్లుల ఎకౌంట్లో వేశాం. కార్యకర్తలంతా ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. డబ్బులివ్వడమే కాదు, తల్లులను గౌరవించాలని క్రమశిక్షణ, పట్టుదలతో పార్టీ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి. కుటుంబం అన్నాక సమస్యలుంటాయి, కలసి కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుందామని అన్నారు. పార్టీలో సంస్కరణల కోసం జగన్ పై కంటే 5రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడతా. నాలుగుగోడల మధ్య సమస్యలు చర్చిద్దాం, నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడదాం. బాబు నియోజకవర్గాలకు వెళ్లినపుడు కూడా కార్యకర్తలను కలుస్తున్నారు, పార్టీ వ్యవస్థలో మార్పులు తెచ్చాం. నిరంతరం పార్టీ కేడర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. క్షేత్రస్థాయిలోకి వెళ్లందే సమస్యలు తెలియున్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు విజయవంతం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం, ఈ ఏడాదిలోనే నిరుద్యోగ భృతి కూడా ఇస్తాం. మెగా డిఎస్సీలో 16,347 పోస్టులు భర్తీచేస్తున్నాం, మిగిలిన ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పద్ధతి ప్రకారం భర్తీచేస్తాం. గత 12నెలల్లో అయిదేళ్లలో రాని కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. ఎప్పుడు లేనివిధంగా సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. మంత్రివర్గంలో 17మంది కొత్తవాళ్లు ఉన్నారు, అయినా మంత్రులందరు తరచూ కూర్చొని క్షేత్రస్థాయి సమస్యలు తెలుసు కుంటున్నామని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగూరు నారాయణ, ఎన్ఎండి ఫరూక్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

బారాషాహిద్ దర్గాలో..

# తెలంగాణ విద్యుత్ సీజేఎం ప్రార్థనలు

- మతసామరస్యానికి ప్రతీక రొట్టెల పండుగ
- తెలంగాణ సీజేఎం నందకుమార్



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** తెలంగాణ విద్యుత్ సంస్థలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా పనిచేయు చున్న మన నెల్లూరు వాసి కొమరగిరి నంద కుమార్ సోమవారం నెల్లూరు బారాసాహెబ్ దర్గాను సందర్శించడం జరిగింది. దర్గాలోని విద్యుత్ శాఖ స్టాల్‌కు వచ్చి అందరిని ఆప్యాయంగా పలకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సొంత ఊరు నెల్లూరు జిల్లా అని నా మొదటి పోస్టింగ్ కూడా నెల్లూరు లోనే నెల్లూరులోనే ఏఈ, ఏడిఈ, డిఈ, ఎస్ఈగా పనిచేశానని విభజన లో భాగంగా నేను తెలంగాణ రాష్ట్రానికి వెళ్లడం జరిగిందని తెలిపారు. నేను ప్రతి సంవత్సరం రొట్టెల పండుగలో పాల్గొనడం ఆనవాయితీ అని ఈ రొట్టెలు పండగ మతసామరస్యానికి ప్రతిరూపమని తెలిపారు. ఇక్కడ రొట్టెలు పట్టుకున్న వారికి వారి కోరికలు కచ్చితంగా తీరుతాయని నాకు ప్రగాఢ నమ్మకం అని తెలిపారు. ఈ కార్యక్రమాలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ నెల్లూరు శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంఆర్‌టీ లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన వీఎస్‌యూ వైస్ ఛాన్సలర్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత విద్య, ఐటీ శాఖ మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



# ఉత్సవాల్లో భాగంగా మల్లయుద్ధం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ కృష్ణ ధర్మరాజస్వామి వారి బ్రహ్మోత్స వాలలో భాగంగా సోమవారం ఉదయం చప్పర ఉత్సవం ఘనంగా నిర్వహించారు. రాత్రి మల్ల యుద్ధం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ఆలయ కార్యనిర్వ హణాధికారి జానకమ్మ ఆధ్వర్యం లో ఆలయ అర్చకులు, పాలకమండలి సభ్యులు వారి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.